www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 3, డిసెంబర్ 2024 పేజీలు: 04


3వ పేజీలో..

పాలకుర్తి అభివృద్ధికి సీఎంను కలిసిన యశస్విని రెడ్డి

# నల్లమలను టూరిజం హబ్‌గా చేయడమే లక్ష్యం

## అభివృద్ధి పనులకు రూ.25కోట్లు మంజూరు

- నల్లమల్ల ప్రాంతంలో లింగమయ్య స్వాములకు ప్రసిద్ధి
- నల్లమల్ల ప్రాంతం ఊటీ లాంటిది
- అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన







అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–డిసెంబర్ 2:

అచ్చంపేటలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతున్న.నల్లమల ప్రాంతాన్ని టూరిజం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గత ఆగస్టు నెలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులను నల్లమల్ల ప్రాంతం ఆహ్వానించి ప్రాంతంలో ఉన్నటువంటి ప్రసిద్ధ ప్రముఖ దేవాలయా లను గుహలను పర్యాటక ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఈ పర్యటన నేపథ్యంలో నల్లమల ప్రాంతాన్ని ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ వివరాలు 2లో..



3వ పేజీలో..

## మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభం

3

## బాధతో వచ్చే వారికి భరోసా కల్పించాలి

- వృత్తి ధర్మాన్ని తప్పకుండా పాటించాలి
- నూతన పోలీసు కానిస్టేబుల్‌లకు ఎస్పీ రావుల గిరిధర్ దిశానిర్దేశం



# నల్లమలని టూరిజం హబ్‌గా చేయడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

రెడ్డికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి ముఖ్యమంత్రి మంత్రివర్యులు సూచనతో ఈరోజు నల్లమల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నల్లమల ప్రాంతం ఊటీ లాంటిది ఇక్కడ పర్యాటక ప్రాంతంగా మారిస్తే ఎంతో మంది ప్రయాణికులు పర్యాటకులు ఈ ప్రాంతాలను సందర్శించి కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.ఈ కార్యక్రమంలో విజయ డైరీ అచ్చంపేట చైర్మన్ నరసయ్య యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి మాజీ ఎంపీపీ రామనాథం ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన

లింగాల మండలంలోని సురాపూర్‌లో, మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవన కేంద్రాల కోసం భూమి పూజ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నూతన అంగన్వాడి భవనాల యొక్క భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేయడం జరిగినది. అచ్చంపేట నియోజకవర్గం ప్రతి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల సొంత భవనాలు ఉండాలనేదే తన యొక్క ఆశయమని విద్యార్థి దశ మొదలయ్యేది అంగన్వాడి కేంద్రాల నుంచేనని చిన్నారులు మొదటి బడి అంటేనే అంగన్వాడి కేంద్రం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు, అంగన్వాడి సిడిపిఓ ధమాయంత్రి,సూపర్వైజర్ గిరిజ,లింగాల మండలం ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీ ఓ చంద్రశేఖర్, లింగాల మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, మండల మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, గ్రామ ముఖ్య నాయకులు ఎల్లా గౌడ్, గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీను, తిరుపతయ్య మూడవది వెంకటేష్ చిన్నయ్య, లింగాల మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, శ్రీశైలం బాలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.





## బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు పంపిణీ

- కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం
- బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులు అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్–డిసెంబర్ 2:

బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి ప్రభుత్వ పాఠశాలకు 8 కంప్యూటర్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైరస్ ల్యాబ్స్ సంస్థ సహకారంతో, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కృష్ణ పాడిశెట్టిలతో కలిసి, కూకట్ పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులకు కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 2024బ25 లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10/10 గ్రేడ్ పాయింట్లతో పూర్తి స్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తే ఒక్కో విద్యార్థిని లక్ష రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్న ముఖ్య లక్ష్యంతో ముందుకు వస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను మెరుగుపరిచి వారికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి, మేనేజర్ జిడ్డు సూర్య, పొలిటికల్ అడ్వైజర్ వంశీ, సిరస్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ బగారు, గ్లోబల్ హెడ్ ప్రేమ్ కుమార్, హరి చంద్ర, హెచ్.ఎం మల్లయ్య, ఉపాధ్యాయులు, స్థానిక రాజకీయ నాయకులు నరేందర్ గౌడ్, కర్రీ జంగయ్య, మాక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ భాయ్, మేకల హరి నాథ్ పాల్గొన్నారు.







## జహీరాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

– పాల్గొన్న బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గోదావరి అంజిరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్,
(స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)– డిసెంబర్ 2:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇంచార్జి శ్రీ గొల్ల భాస్కర్ శ్రీనివాస్ గౌడ్ , సుధీర్ బండారి , బక్కయ్య గుప్తా ,పూల %బ%సంతోష్ గారు, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి ,మండల అధ్యక్షులు దుర్గయ్య, విశ్వనాథ్ , వైద్యనాథ్ , ఓం కార్ , శ్రీకాంత్ %దీజేవీ% నాయకులు అనిల్ సీనియర్ నాయకులుబండి వెంకట్ ,బొగ్గుల సంతోష్ , మల్లేష్ ,సురేష్, అప్పం శ్రవణ్ , పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలన వైఫల్యాలను ఎండగడుతూ నిర్వహించిన బైక్ ర్యాలి విజయవంతంగా జహీరాబాద్ అసెంబ్లీ పరిధిలో నిర్వహించిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జహీరాబాద్ ప్రాంతంలో చెరుకు రైతులను అధికంగా వున్నప్పటికీ ఇక్కడ వున్నా చెరుకు రైతులకు మద్దతుగా నిలవకుండా ఇక్కడ రైతుల భూములను కూడా ఫార్మా కంపెనీ కోసం లాక్కోవడం తెలంగాణ రైతాంగాన్ని అలాగే చెరుకు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వున్నా చిత్త శుద్ధి తేటతెల్లం అవుతుంది, ఈ ప్రాంతంలో సాగునీరు కోసం నారింజ ప్రాజెక్ట్ వున్నప్పటికీ కనీసం జహీరాబాద్ ప్రాంత ప్రజల నిరుపయోగంగా మారడం దురదృష్టకరం. ప్రస్తుతం ఈ జిల్లా నుండి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రతినిత్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహ జహీరాబాద్ ఈ ప్రాంతంలో ఇప్పటికే వాయుకాలుష్యం తో ప్రజలు సతమతం అవుతున్నకూడా వారి ఆరోగ్యం పట్ల ఎలాంటి ఆలోచన లేకుండా ఇక్కడి ప్రజల ఆరోగ్యంతో చలగటం ఆడటం ఇక్కడ మంత్రిగారు ఈ ప్రాంత ప్రజలపై చూపిస్తున్న ప్రేమకు నిదర్శనంగా అర్థమవుతుంది. ఈ ప్రాంతంలో ఇటీవలే వాక్స్ బోర్డు కూడా భూములను అక్రమించినట్లుగా వార్తలు రావడం రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములన్నీ వాక్స్ అధీనంలోకి వెళ్ళడం దురదృష్టకరం. మహాలక్ష్మి పేరుతో మహిళలకు తులం బంగారం పేరు చెప్పి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం అని చెప్పి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్నే అంధకారంలోకి నెట్టారని అన్నారు.



# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరిన

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,ఝాన్సీరెడ్డి

హైదరాబాద్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 02

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన కెనాల్ కాలువలు, ఆయా గ్రామాల రోడ్ల మరమ్మతులు, మార్కెట్ల అభివృద్ధికి,పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు కేటాయించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి సోమవారం పలు వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా రైతుల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల మిగిలి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలని పలు రైతుల నుండి వినతులు వస్తున్నాయని వాటిని పూర్తిస్థాయిలో మాఫీ చేసే



విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు యశస్విని,ఝాన్సీ రెడ్డిలు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి పథకం,వరి ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తుందని ప్రజలంతా నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులను త్వరలో మంజూరీ చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు...



# ఆక్రమణలను అరికట్టాలి

## -అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణంలో నూతనంగా సంతరించుకుంటున్న ఆక్రమణలను అరికట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. షాపింగ్ మాల్స్ ముందు పార్కింగ్ కు బదులు కూరగాయల దుకాణాలు, ఐస్ క్రీమ్ పార్లర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రోడ్లను ఆక్రమిస్తుంటే మునిసిపల్ అధికారులు అవినీతికి పాల్పడుతూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల విస్తరణ చేపట్టి కొన్ని ప్రాంతాల్లో విశాలమైన స్థలాలను ఏర్పాటు చేయగా అట్టి స్థలాల్లో కొందరు అక్రమంగా డబ్బాలు వేస్తున్నారని వాటిని వెంటనే తొలగించి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని కోరారు. ఆక్రమణదారుల నుంచి మునిసిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి డబ్బులు దండుకొని ఆక్రమణలను అడ్డుకోవడం లేదంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అవినీతి అక్రమాలు చేసే వారిపై అఖిలపక్ష ఐక్యవేదిక వెంటాడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శరత్చంద్ర, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయం

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి
## -జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా జనరల్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ ను స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి నేతృత్వంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మానవతా దృక్పథంతో వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అత్యవసర సేవలు ఏర్పడినప్పుడు వైద్యులు సమయపాలనతో పని లేకుండా సహృదయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ వసతి లేక ఎంతో మంది మృత్యువాత పడుతున్నట్లు తమ దృష్టికి రావడంతో ప్రత్యేకంగా కృషిచేసి ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశానని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు

## నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

మండలం ,గణేష్ కుంట తండాలో పర్యటించి,ఎస్ డిఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్న తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజి పడకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించీ,సకాలంలో పూర్తి చేయాలి అని,ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదడానికి



నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ శ్రీను పాలకుర్తి సోమనాథ ఆలయ డైరక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు రేట%శీ%లా గోవర్ధన్ రేడ్డి మునవత్ రవి మండల యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్ పీరాని ప్రవీణ్ మరియు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ గండి మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట వేడుకలు

## మొదటిరోజు గణపతి పూజ, గోపూజ, తదితర పూజలకు హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన్న ప్రతాప్.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 02:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లి, చిన్న తోకటలో శ్రీ రేణుక ఎల్లమ్మ, గండి మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట, 3 రోజుల పాటు జరిగే వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశము, నవగ్రహ, క్షేత్రపాలక యోగిని మండపస్థాపన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, ఆలయ కమిటీ%ఎ% సభ్యులతో



కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, కొండల్ యాదవ్, అశోక్ ముదిరాజ్, ముఖేష్ యాదవ్, జాజుల క్రాంతి, జాజుల సాయి, సీతారాం, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధతో వచ్చే వారికి భరోసా కల్పించాలి

## -వృత్తి ధర్మాన్ని తప్పకుండా పాటించాలి
## -నూతన పోలీసు కానిస్టేబుల్ లకు ఎస్పీ రావుల గిరిధర్ దిశానిర్దేశం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పోలీసు స్టేషన్ లకు బాధతో వచ్చే వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. 9 నెలల పాటు శిక్షణ పొంది విధుల్లో చేరే నూతన పోలీసు కానిస్టేబుల్ లకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ దిశా నిర్దేశం కల్పించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాకు 118 మంది ఎంపిక కాగా 85 మంది సివిల్ కానిస్టేబుల్ 26 మంది మహిళా కానిస్టేబుల్ 33 మంది 13 కానిస్టేబుళ్లు ముగ్గురు మహిళా ఆర్మూర్ కానిస్టేబుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం రాకముందు బాధితుడికి పోలీసు శాఖ తరపున ఎలాంటి న్యాయం కావాలని ఆశించారు ప్రస్తుతం మీరు పోలీసుగా విధి నిర్వహణ కూడా బాధితు డికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. నేరాల నియంత్రణకు నూతన టెక్నాలజీని ఉపయోగించి పోలీసు శాఖకు మంచి గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజవత్ సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు గుర్తింపుగా 2కే రన్ విజయవంతం





## ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజలు మెచ్చే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఏడాది కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన మేరకు జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన 2కే రన్ ఆర్డీవో ఆఫీస్ వరకు చేరుకొని, తిరిగి బాలుర కళాశాల మైదానానికి చేరుకొని ముగింపు జరిగింది. 2కే రన్లో విద్యార్థులు, యువకులు, పోలీసులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొని ఉత్సాహంగా పరుగు తీశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు చూరగొంటుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా డిసెంబర్ 9వ తేదీ వరకు రోజూ వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందులో భాగంగానే నేడు 2కే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముంబై ఒలంపియాడ్ కు తొర్రూర్ ఉపాధ్యాయురాలు వందన ఎంపిక

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 02**

డివిజన్ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా రావర్తి వందన హెచ్ బి సి ఎస్ సి ముంబై వారు నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఎక్స్పోజర్ క్యాంప్ ఫర్ టీచర్స్ కొరకు ఎంపికయ్యారు డిసెంబర్ 4 2024 నుండి డిసెంబర్ 7 2024 వరకు నాలుగు రోజులు హెచ్బిసిఎస్సి ముంబై నందు కెమిస్ట్రీ క్యాంప్ అటెండ్ కావడం కొరకు వెళ్లడం జరుగుతుంది. గతంలో హెచ్ బి సి ఎస్ నిర్వహించిన ఫిజిక్స్ మరియు ఆస్ట్రోనామిక్ క్యాంపులను కూడా వెళ్లి వచ్చి తగిన తర్ఫీదు పొంది విద్యార్థులతో ఆ విషయాలను పంచుకొని పాఠ్యాంశాలే కాక పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను ట్రైన్ చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం లింగమూర్తి, బ్రహ్మానంద రెడ్డి, వీరస్వామి, చంద్రమౌళి, యాకస్వామి, రేణుక, జ్యోతి తదితరులు అభినందించారు.



## సివికె అచ్చంపేట ప్రీమియం లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 2**

అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సోమవారం రోజున సివికే అచ్చంపేట ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ ను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పోటీల్లో యువత పెద్ద ఎత్తులో పాల్గొని మీ యొక్క ప్రతిభను చాటుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మైదానాన్ని పరిశీలించి. త్వరలోనే ఎన్టీఆర్ మినీ స్టేడియాని విస్తీర్ణము చేసి అన్ని వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఆటను ప్రారంభించే సమయంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ క్రికెట్ ఆడడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఎన్ ఎస్ యు ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు సంతోష్, అచ్చంపేట ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మద్దిమడుగు దేవస్థానం డైరెక్టర్ హలరాజు,మాజీ ఎంపీపీ రామనాథం,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్,లాలూ నాయక్ పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగవి మతి స్థిమితం లేని ఆరోపణలు

- ఇక నైనా మానుకో...
- మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కుంద మల్లికార్జున్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) హరి భారత్ డిసెంబర్ 2**



డిసెంబర్ 1న హైద్రాబాదు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ విజయవంతం కావడం తో మతిస్థిమితం కోల్పోయి న ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ సభ నిర్వాహకులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం తగదు అని మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ అన్నారు..మాలలు లేరు అనుకున్న మంద కృష్ణ మాదిగ కు మాలల సింహగర్జన తో మాలలు తగిన బుద్ధి చెప్పిరని అన్నారు.మాలలు తమ హక్కుల కోసం ఐక్యమతం తో పోరాటం చెస్తే జీర్ణించు కోలేక లేని పోని ఆరోపణలు చేస్తున్నాడు... ఇక నైనా మానుకో వాలి అన్నారు.చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామీ పై ఉద్దేశ పూర్వకంగా నే మంద కృష్ణ ఆరోపణలు చేస్తున్నారని..మాల ప్రజా ప్రతినిధులు కు యావత్ మాల లు అండగా ఉంటారని అన్నారు.

## బీసీ డెడికేటెడ్ కమిషన్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) డిసెంబర్ :2**

సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల రిజర్వేషన్ పై బీసీ డెడికేటెడ్ కమిషన్ అధ్యక్షులు శ్రీ భూసాని వెంకటేశ్వర్లు (%IAS Rtd%) సంగారెడ్డి జిల్లాకు విచ్చేసినారు కావున జిల్లాపరిషత్ మీటింగ్ హల్ సంగారెడ్డి నందు స్థానిక సంస్థల రిజర్వేషన్ పై వినతులు సమర్పించినవారి లో బీసీ కులాలో పద్మశాలియులు( %BC -B Sl%.17) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ కార్యదర్శులు మునిపల్లి విశ్వనాథం , పద్మశాలి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్ . కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మొత్తం జనాభాలో 35 నుంచి 40 లక్షల వరకు ఉన్నారు మాకు 12% నుండి 20% వరకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించగలరని మనవి.

# నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం

## నూతన పవర్ బోర్ వెల్ ప్రారంభం

## విడతలవారీగా వివిధ సమస్యల పరిష్కారానికి కృషి

## శ్రీ గణేష్ కంటోన్మెంట్ శాసనసభ్యులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 02:**



కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. నియోజకవర్గంలోని 5వ వార్డు, 108 బజార్ బస్తీలలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. స్థానికులు వారి బస్తి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యే దశగా చూస్తానని హామీ ఇచ్చారు.

**నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే శ్రీ గణేష్.**

7వ వార్డు తిరుమలగిరి ఇందిర నగర్ లోని నీటి సమస్యను స్థానికులు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ మంజూరు చేసిన నిధులతో పవర్ బోర్ వెల్ ను ప్రారంభించారు. విడుదలవారీగా ఏ సమస్యలు ఉన్న అన్ని పరిష్కరించడమే తన లక్ష్యమని అన్నారు. నీటి సమస్య తో పాటు వివిధ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేలుకుంట సతీష్, స్థానిక నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.